కథా నిలయం
శ్రీకాకుళం

# ఇల్లు

చాలా ఏళ్ళ తర్వాత మా ఊరికొచ్చాను. గ్రామంలో మిగిలిన కొంచ్ర కాస్తా అమ్మేసి, ఉద్యోగి దూరభూమి లేదు అనుకుంటూ ప్రవాసాంధ్రుణ్ణి అయిపోయాను. ఎన్నెన్నో ఏళ్ళక్రితం సంగతి!

దాసుతో నడుస్తున్నాను. చిన్ననాటిమిత్రుడు టీచర్‌గా అక్కడే స్థిరపడిపోయాడు వాడు.

చెరువు గట్టుమీదికొచ్చాం.

నా నడక ఆగింది. ఆ చెరువుని మా ముత్తాత తవ్వించాట్ట.

మా నాయనమ్మ ఆ కథలూ, గాథలూ చెప్తూ వుండేది.

కళ్ళు విచ్చుకుని నలువైపులా చూశాను. ఎంత పెద్ద చెరువు? తూర్పున దేవాలయం. దాని ప్రక్కన ఊడలమర్రి.

దక్షిణాన గట్టు దిగువగాపొలాలు. ఉత్తరవైపున ఊరికి పెద్దబజారు. పడమర - మేం నిలబడిన మేర - ఇప్పుడు పంచాయితీ కార్యాలయం. పిల్లల పార్కూ వచ్చినాయి.

పోషణ కరువైన బిడ్డ మాదిరిగా ఉంది పార్కు. ఆనాటి మట్టిరోడ్లు - ఇప్పుడు కక్కరోడ్లయినాయి.

పరీక్షగా మరోమారు చుట్టూ చూశాను. చప్పున స్ఫురించింది. మేము నిలబడిన చోటు ఉండాల్సిన జువ్విచెట్టు దానికి వెడగా నేరేడు చెట్లూ లేవు. ఆ జువ్విచెట్టుకు తాటిబద్దల ఉయ్యాల ఉండేది. అట్లతద్దె. ఉండ్రాళ్ళ తద్దె వంటి పండగరోజుల్లో ఆ ఉయ్యాల ఎంతో ఉత్సాహంగా ఆకాశాన్నంటుతూ వుండేది.

మామూలు రోజుల్లో సుబ్బయ్య మామయ్య ఇంట్లో విశ్రాంతి తీసుకుంటూ వుండేది. జువ్విచెట్టు ఉయ్యాల్లో కూచుని ఊగుతూ, అల్లంత దూరాన వున్న నేరేడు

కొమ్మని అందుకు రావడం - ఆ రోజుల్లో కుర్రకారుకి పందెంగా వుండేది. పండగరోజుల్లో ఊరి ఆడపడుచులూ ఈ పందెంలోకి దిగేవారు!

ఎవ్రబ్బాయా- ఈయన మన వెంకటప్పయ్య కొడుకు కదూ? ఎవరో పెద్దాయన దాసుని తన ప్రశ్నతో నిలవేశాడు.

తీరపార చూశాను. ఆయన గోపయ్య పెదనాయన అని పిలిచేవాళ్ళం మేము.

నాన్నంటే వల్లమాలిన అభిమానంగా వుండేవాడు. చాలా వయస్సు వచ్చేసింది.

అవునంటూ సమాధానం చెప్పాడు దాసు. ఆయన చాలా కబుర్లు తవ్వుకొచ్చాడు. ఆ రోజులు వేరు, ఆ ఆప్యాయతలు వేరు. ఆ యిచ్చి పుచ్చుకోవడాలూ వేరు. అభిమానం పంచుకోవడము వేరే. గోపయ్య వెళ్ళారు.

నా ఆలోచనల్లో నాన్న. ఆయన క్రమశిక్షణా, ఊరివారందరికీ తలలో నాలుకలగా మసలిన ఆయన మంచితనమూ, వ్యక్తిత్వమూ స్ఫురణకొచ్చాయి.

ఏదో భావోద్వేగానికి లోనైనట్లున్నావ్?" దాసు పలకరించాడు.

ప్రస్తుతంలోకి వచ్చాను. దాసు పక్కున నవ్వాడు.

"ఆ రోజుల్ని తలచుకుని ఈ మార్పుల్ని చూస్తుంటే నిజంగానే మన చిన్నతనం గుర్తుకొస్తుంది" అన్నాడు. "చిన్నతనం" పదాన్ని నొక్కి పలుకుతూ.

నాకూ నవ్వొచ్చింది. ఇద్దరమూ నడవటం మొదలెట్టాము.

నేను దాసునే చూస్తూ అడుగులు వేస్తున్నాను. ఏడో తరగతిలో వుండగా ప్రారంభమైంది మా స్నేహం.

"వాడితో నీ స్నేహ మానెయ్యకపోతే, నిన్ను ఇంట్లోనుంచీ తరిమేస్తాను జాగ్రత్త" అని కసురుతూవుండేది నాయనమ్మ.

ఆమె చాదస్తపు మనిషి. ఆచారాలు పట్టింపులు ఎక్కువ! అయినా అట్లాంటి హెచ్చరికలు వినే వయస్సా అది?! చద్దన్నాలు అయ్యాక నేరేడుపళ్ళు ఏరుకు రావడానికో , ఈతగెలలు కొట్టుకురావడానికి, తాటిగెలలు దించడానికో డొంకన పడేవాళ్లం.

వచ్చేటప్పుడు దూడకి నాలుగు లేత పరకలు తేవడం నా పని. దారిలో మా తోట ఓ మజిలీగా నిలిచేది.

అక్కడ సీమ చింతకాయలో, సపోటాలో, మామిడిపిందెలో, చింతచిగురో దొరికేవి. లేదా తోటలో ఏ చెట్టు కొమ్మమీదో కూచుని పుష్పవిలాపం రాగాలు తీసేవాళ్లం.

"బాగున్నారా మాష్టారు?" ఎవరో దాసుని పలకరించారు. "ఆ... ఆ..." అని ముందుకు కదిలాడు దాసు. నేను 'ఎవరాయన?' అని అడిగాను.

"పీహెచ్‌సీలో గుమాస్తావే" అన్నాడు దాసు. ఆ వెంటనే " మీ ఇంటి విషయంలో ఇతని పాత్రా వుందిలే" అన్నాడు. వివరాలేవీ చెప్పలేదు. నేనూ అడగలేదు.

నడుస్తూ, నడుస్తూ చింతలతోపు దగ్గరకి వచ్చాం. "ఈ కనిపించే పొలాలన్నీ మీవేగా అప్పట్లో?" అన్నాడు దాసు. గుండెల్లో ముల్లు గుచ్చుకొన్నట్లయింది నాకు. ఎదురుగా చూశాను. గత వైభవ చిహ్నం. నేడు సుభిక్షంగానే ఉంది.

ఎటొచ్చీ యాజమాన్యం చేతులు మారింది. మా ముగ్గురు అత్తల పెళ్ళిళ్ళకూ, మా తాతయ్య రామనామ సప్తాహాల సమారాధనలకూ హరించుకుపోయిన ఆస్తి.

నా మనసులో మెదులుతున్న భావాల్ని గమనించినట్లున్నాడు దాసు.

"ముందుకు నడిచిన కొద్దీ - ఆనాటి మీ నిమ్మతోట నిన్ను నిలవేస్తుంది. మెరకచేను చాలా ప్రశ్నలు వేస్తుంది. చాల్లే పద. వెనక్కి తిరుగుదాం" అన్నాడు.

ముక్కుమీద గుద్దిన వాస్తవాలు. ఆలోచనతో పాటు కాలు సాగింది. ఊరివైపు మరలేం. ఇప్పుడు నెలవెలుగు పరచుకుంది. ఏవో సవ్వళ్ళు. ఓ మూలనుంచీ పశువులకు పెట్టిన కుమ్మపొగ కమ్ముకుంటోంది. దాసువైపు చూశాను. తుమ్మచెట్లకున్న గడ్డి సంచుల్లాంటి పిచ్చుకగూళ్ళని చేత్తో తడుతూ నడుస్తున్నాడు. ఊళ్ళోకి వచ్చేశాము. వీధుల్లో కరెంటు దీపాలు వెలుగుతున్నాయి.

ఆనాటి బ్రాహ్మణవీధి,మార్పు కొట్టొచ్చినట్లు కనపడుతోంది.

బట్టల దుకాణాలూ, ఫ్యాన్సీ షాపులూ వెలిసినాయి.

ఆనాటి గ్రామస్థుల్లో ఎవరున్నారో, ఎవరు పట్నాలు పట్టిపోయారో?

తెలిసిన మొహం వొక్కటీ కనపడలేదు. 'మీ ఇంటి దగ్గరకొచ్చాం' అన్నాడు.

మర్నాడు - నేను హైదరాబాద్‌కొచ్చేశాను. విశేషాలు విన్నది శ్రీమతి. ఆ తర్వాత నెమ్మదిగా చెప్పింది. "ఇల్లు బాగు చేయించుకుని మరో అంతస్థు వేయించుకుంటారట ఇంటివాళ్ళు ఖాళీ చెయ్యమన్నారు మనల్ని" అని!

నేనిప్పుడు వేరే ఇల్లు చూసుకోవాలి!!

దాసు – చాలా యథాలాపంగా.

ఇద్దరమూ నిలబడిపోయాం.

అవును. అది మా ఇల్లు! నాకు మనసులో చెప్పుకోలేని ఉద్విగ్నత!

మేము ఊరు వదిలి వెళ్ళిపోయేటప్పుడు దాన్నీ అమ్మకానికి పెట్టింది అమ్మ.

కానీ ఊళ్ళో వాళ్ళకెవరికీ ఆ లోగిలితో పని లేకపోయింది. అమ్మలేక పోయాము.

అందులోనూ – అప్పటికే అది బీటలు వారింది. మా బతుకులాగానే.

ప్రహరీగోడ పడిపోయింది. అక్కడంతా పిచ్చిమొక్కలు కంచెలా వ్యాపించాయి.

వసారా గోడల్లో సున్నం చవుడు బట్టి ఇటుకలు ఊడివస్తున్నాయి.

బంగాళా పెంకులు కప్పు బాగానే కూలిపోయింది. కడపరాళ్ళ గచ్చు సగానికి సగం పగిలేపోయింది.

మామయ్యకి వొప్పజెప్పి వెళ్ళిపోయం మేము.

మావయ్య కూడా దాన్ని గురించి అంతగా పట్టించుకోలేదు.

ఆ తర్వాత ఆయనా కాలం చేశాడు. నేను అప్పుడు ఈశాన్యభారతంలో వున్నాను. అప్పటికీ అమ్మ చనిపోయి చాలా ఏళ్ళయింది.

మావయ్య పోయిన తర్వాత, ఉత్తరాల ద్వారా, ఆ కాలంలో వున్న ఎన్‌టీడీ ద్వారా అతి కష్టంమీద ఇంటి గురించిన బాధ్యతని దాసుకి అప్పచెప్పాను.

ఓసారి దాసు ఉత్తరం రాశాడు. ఆ సమయంలో నేను బొంబాయిలో ఉద్యోగంలో ఉన్నాను. మా గ్రామాన్ని టౌన్‌లో కలిపింది ప్రభుత్వం" ఇంటి పరిస్థితేం బాగాలేదు.

కోతలకొచ్చిన కూలీలు పిల్లల్తో కుక్కల్తో మీ ఇంట్లో సహజీవనం చేస్తున్నారు" అని ఉత్తరంలోని సారాంశం.

మా లోగిలి నా కళ్ళల్లో మెదిలిందానాడు. నా బాల్యంలో ఎప్పుడూ పెళ్ళి పందిరిలా కళకళలాడుతూ వుండేది ఇల్లు.

వ్రతాలూ, పూజలూ సమారాధనలూ, సంతర్పణలూ, సప్తాహాలు జరుగుతూ వుండేవి. ఏడాదికోసారి సావిత్రి గౌరీదేవి వ్రతం వచ్చేది. వారం రోజుల్లోఏమో జరిగేదా వ్రతం.

రోజూ ఎంతోమంది ముత్తైదువుల కోలాహలం నందనవనం నేలకొచ్చినట్లుండేది.

"నడు" అన్నాడు దాసు. ప్రస్తుతంలోకొచ్చాను.

ఇల్లూ, ఆవరణ – అంతా కలయతిరిగాను. చూసిన గదులే మళ్ళీ చూశాను.

పెరడూ, దొడ్డీ – అంతా మునిసిపాలిటీ వారి 'డంపింగ్ యార్డ్' లా వుంది. గుడ్డిదీపాలు! ఇల్లు నిప్పచ్చరంగా వుంది.

ఆవరణలో రిక్షాలూ, లాగుడు బండ్లూ, కొలుములూ, టార్పాలిన్ కప్పులతో చిన్న చిన్న గుణారాలు! కళ్ళనీళ్ళు ఉబికినాయి.

హారంలా మెరుస్తున్న ఆ వీధిలో నీరుదిగిన రాయిలా వుంది మా ఇల్లు.

దాన్లో కాపురముంటున్న మనుషులు బిక్కుబిక్కుమంటూ ముడుచుక్కూచున్న టికెట్‌లేని ప్రయాణీకుల్లా కనిపిస్తున్నారు.

"ఆ ఆగ్నేయంల గది వుందే. అందులో మనుషుల్నే ఆ పిహెచ్‌సీ గుమాస్తా దించింది. నేను అడ్డుకోబోతే నానా యాగీ చేశాడు" – అని "ఇప్పుడు మనం ఎవరికి మొరపెట్టుకున్నా ఏమీ జరగదు.

ధైర్యమూ, వోపికా వుంటే బస్తీలో ఏ గూండానన్నా పట్టుకోవాలి" అన్నాడు దాసు.

నేను అతనివైపు తేరిపార చూశాననుకున్నాను. కానీ నా చూపుని కన్నీటి తెర అడ్డుకుంది. "రాజకీయం తెస్తున్న పరిణామాల మహిమ. మన వల్లకాదులే" అనేశాను. కళ్ళు తుడుచుకున్నాను.

"చాలా దారుణమైన పరిస్థితి.జ చట్టాలూ, రూల్సూ వంటివి మన పక్షాన నిలవ్వు. కాగితాల్లోనూ, శుష్కప్రియాల్లోనూ దాక్కుంటయ్" అంటూ పేలవంగా నవ్వి, "మంచి ఆస్థి...!" విచారాన్ని వ్యక్తం చేశాడు.

మ్లానంగా నవ్వేశాను. దగ్గరకొచ్చి మాట కలిపిన ఆ ఇంటికి నేను సొంతదారుననని చెప్తున్నాడు దాసు.

గంటాగంటన్నర గడిచింది.

దాసు ఇంటికి కాలు కదల్చాము. భోజనాల తర్వాత అడిగాడతను. "బాధగా వుంది కదూ?" అని.

"లేదు. పదిహేనేళ్ళ తర్వాత పల్లెకొచ్చి చాలా తృప్తిగా వెళ్తున్నాను దాసూ.

పదిమంది అభాగ్యులు తలదాచుకోవటానికి ఈ ఇల్లు గూడుగా ఉపయోగపడుతోంది. అదే సంతోషం. ఈ నాటకాన్నిలా సాగనీ, చూద్దాం" అన్నాను.

-సన్‌ఫ్లవర్ సంపూర్ణ వారపత్రిక, ఏప్రిల్4, 2012